అమ్మాయిని
అబ్బాయనుకుని
మనసిచ్చిన
ఆమె ప్రేమ?

పచ్చిగోళ్ల సుధ

కథ

# లవ్

'ప్రేమ' — రెండు అక్షరాలే మనిషిని బతికిస్తాయి. మనిషికి బతుకు నిస్తాయి. ఈ రెండు అక్షరాలే రెండు జీవితాలకు మూలమవుతాయి. ప్రేమ పవిత్రం. ప్రేమ అనిర్వచనీయం. ప్రేమ మహత్తర కావ్యం. ప్రేమ పొందలేనివాడు, ఎలా పొందాలో తెలియనివారు జీవితంలో ధన్యత పొందలేరు. ప్రతి మనిషి తల్లిప్రేమ — చెల్లిప్రేమ — అన్నప్రేమ — ప్రియురాబు ప్రియుడు ప్రేమ — ఇలా ఎవరో ఒకరి ప్రేమ త్రాగుతూనే బతుకుతారు.

కానీ అసలైన ప్రేమ పొందేవారు చాలా తక్కువ. అసలు ప్రేమంటే తెలియనివారు, ఆకర్షణకు ప్రేమనే పేరు పెట్టుకుని ప్రేమలో విజయం పొందినట్టు తృప్తి పొందేవారు ఎక్కువ. నిజమయిన ప్రేమను వర్ణించడానికి ఏ ఒక్కరు సరిపోతారు? ఏ అక్షరాలు సరిపోతాయి? ప్రేమ తన ఊపిరి, ప్రేమ తన ప్రాణం, ప్రేమ మరణం... ప్రేమే అన్నీ అనుకునేవారు ఎక్కడోకానీ మనకు ఎదురవరు.

ప్రేమ గురించి చెప్పేముందు నాకు తెలిసిన మేఖల గురించి చెప్పాలని వుంది. మేఖల ప్రేమ నిజమయిందా? ఆమె ప్రేమను సమాజం హర్షిస్తుందా? ఈ ప్రశ్నలకు జవాబు తెలియాలంటే మేఖల కథ మీకు చెప్పక తప్పదు.

మేఖల మన్మథరావు, గీర్వాణిల గారాలపట్టి. డబ్బులో పుట్టి, డబ్బులో పెరిగింది. ఆమె మాటకు ఆ ఇంట్లో ఎవ్వరూ ఎదురుచెప్పరు. నాలుగు పుస్తకాలు చంకన పెట్టుకుని, నలుగురు స్నేహితురాళ్లని వెంట



పెట్టుకుని కాలేజీకి వెళ్లే కూతుర్ని చూస్తూ చదువుల సరస్వతి అనుకునే ఆ తల్లిదండ్రుల కళ్లలో ఎంతో సాధించినట్టు తృప్తి.

"మేఖలా...!"

తల్లి పిలుపుకు తలతిప్పి చూసింది మేఖల ఏమిటన్నట్టు.

"కాలేజీకి వెళ్లవా?" కాలేజ్ టైమ్ అయినా అలాగేవున్న కూతుర్ని చూస్తూ

అడిగింది.

"ఊహూ... ఈరోజు కాలేజీకి శలవు పెట్టాను. ఆర్ట్ ఎగ్జిబిషన్‌కి వెళుతున్నాను" అంది.

"సర్లే...! త్వరగా వచ్చేయ్... మీ నాన్నగారు పిక్చర్ ప్రోగ్రాం పెట్టారు" అంటూ వెళ్లిపోయింది.

మేఖల అద్దం ముందు కూర్చుని అరగంటపైనే అయింది. ఆమె మేకప్ అవడంలో చాలా ఇంట్రస్ట్ చూపిస్తుంది. అందులోనూ ఆర్ట్ ఎగ్జిబిషన్‌కి! ఆమె ఎంతో అభిమానించే... ఆర్టిస్ట్ కిరణ్... ఆర్ట్స్ అన్నీ ఎగ్జిబిషన్‌లో ఉంచుతారు. కిరణ్ అంటే... ఆమెకు ప్రాణం... ఆ ఆర్ట్స్ అంటే తనకెంతో ఇష్టం. ఎక్కడ ఎగ్జిబిషన్ పెట్టినా తను వెళ్లవలసిందే... ఒక ఆర్ట్ ఎంత డబ్బుతోనైనా కొని తీసుకు రావలసిందే! తన బెడ్‌రూమ్‌లో తగిలించవలసిందే!

యవ్వనంలోవున్న ఆమె శరీరం నిగనిగలాడుతోంది. విలిపికళ్లకు చిక్కగా కాటుక దిద్దింది. ఎర్రని పెదవులకు మరింత ఎర్రగా లిప్టిక్ దిద్దుకుంది. రోజ్ కలర్ చీరలో అప్పుడే విచ్చుకున్న గులాబిపువ్వులా వుంది మేఖల. కారు తీసుకుని బయలుదేరింది.

ఆమె ఆలోచనల నిండా కిరణ్ .. ఆమె ఊహల్లో కిరణ్ . కిరణ్ ఆర్ట్స్ తన్ని పిచ్చిదాన్ని చేస్తాయ్ . ఒక్కసారి కిరణ్‌ని చూడాలని, చూసి తన మనసు కిరణ్ ముందుంచాలని, అతనికి ఇష్టమున్నా లేకున్నా... ఓ ముద్దు... చిన్నిముద్దు... తీపిముద్దు... తన జ్ఞాపకంగా తన కానుకగా... అతనికి అర్పించుకోవాలని.

తన మనసులో ఇలాంటి కోరికల ప్రవాహం... ఎప్పుడు పారుతూనే వుంటుంది.

కారుకు ఎవరో అడ్డంగా రావడంతో సడన్ బ్రేక్ వేసింది. ఎవరో తాగి తూలుతూ రోడ్‌మీద ప్రాణం గురించి మరిచిపోయి పరిగెడుతున్నాడు. 'రోగ్స్... వీళ్లు చేసిన వెధవపనికి తనలాంటి వారు పోలీసుస్టేషన్ చుట్టూ తిరగాల్సి వస్తోంది' అనుకుంటూ కారు ముందుకు పోనిచ్చింది.

ఎగ్జిబిషన్ హాల్ దగ్గర కిక్కిరిసిన జనం. మేఖల కారు పార్కుచేసి టిక్కెట్ తీసుకుంది. లోపలికి నడిచింది. ఎదురుగా చైతన్య కనిపించాడు. "హల్లో... బాగున్నారా?" అడిగింది మేఖల.

"ఫయిన్" నవ్వుతూ చెప్పాడు చైతన్య.

చైతన్యకు మేఖలకు చాలా రోజులనుండి పరిచయం. చైతన్య కిరణ్ ఆర్ట్స్‌కు గార్డుగా పనిచేస్తాడు. మేఖల కిరణ్ ఆర్ట్స్ అంటే పడి వస్తుందని చైతన్యకూ తెలుసు. అందుకే ఆమె వచ్చేసరికి అతను ఆమెపట్ల చాలా ఇంట్రస్ట్ తీసుకుని ఆర్ట్స్ ఒక్కొక్కటీ చూపిస్తూ దాని గురించి వివరిస్తూ వుంటాడు. దీనికి కారణం మరోటి కూడా లేకపోలేదు. చైతన్యకు మేఖల అంటే ఇంట్రస్ట్. ఇష్టం. ప్రేమ...!

మేఖలను చూస్తూ చైతన్య అలాగే నిలబడిపోయాడు. ఆమె అందాన్ని ఆస్వాదిస్తున్నాడు. ఆమె ప్రతి కదలికా పరికిస్తున్నాడు. ఆమె ప్రతి పలుకూ పదిలంగా మనసులో దాచుకుంటున్నాడు. కళను అభి

మానించే ఈ కన్నె తను ఆరాధించే దేవత. ఎప్పటికైనా తన జీవిత భాగస్వామి కావాలని అతని కోరిక. ప్రేమ పుట్టడం పెరగడం తేలికే... బతకడమే కష్టం! ఓ ప్రేమపూజారి చైతన్య.

"అద్దులేస్తారా?" అతి నెమ్మదిగా అంది మేఖల.

"సారీ. రండి మేడమ్" అంటూ లోపలికి తీసుకెళ్లాడు.

మేఖల వెనుకే నడుస్తూ ఆర్ట్స్ గురించి వివరిస్తున్నాడు చైతన్య. మేఖల ముగ్ధగా వింటోంది. పరవశించి పోతోంది. అలా నడుస్తూ నడుస్తూ ఓ ఆర్ట్ దగ్గర నిలబడిపోయింది. ఆ ఆర్ట్‌లో స్త్రీపురుషులు ఎంతో సహజంగా ప్రకృతికి ప్రతిబింబంగా... ఒకరి ఒడిలో ఒకరు. అతని చేతివేలు ఆమె క్రింది పెదవిమీద నొక్కిపట్టినట్టు... మరో చేయి ఆమె నడుము మీద బిగించినట్టు ఎంత అందంగా వుందా చిత్రం. ప్రతి మనిషీ స్పందించేట్లుగా, ప్రతి కన్నె పరవశించేట్టుగా... అబ్బ... ఎంత అందంగా గీసారు. నిజంగా కిరణ్ ని తను చూడాలి. చూస్తేగానీ ... తన మనసు కుదుటపడదు అనుకుంది.

"ముందుకు నడవండమ్మా... ఇక్కడే ఆగిపోతే ఎలా?" అంటూ ఏకకంఠంతో పలికిన మాటలు వినిపించేసరికి యాంత్రికంగా ముందుకు కదిలింది.

మేఖల మనసునిండా కిరణ్, చైతన్య మనసునిండా మేఖల. ప్రేమంటే ఇదేనేమో? ఎక్కడ పుడుతుందో? ఎక్కడ పెరుగుతుందో? చివరికి ఎక్కడ చస్తుందో తెలియని చిక్కు ప్రశ్న. ప్రేమ పొందలేని మనసు ప్రాణంలేని శరీరం లాంటిది. ప్రేమపుష్పాన్ని పదిలంగా కాపాడుకుంటూ పవిత్రంగా ఆస్వాదిస్తూ ప్రేమపిపాసిగా బతికే ప్రేమికుల బతుకులు కొన్ని విచిత్రంగానే ముగిసిపోతాయి.

మధ్యాహ్నం పన్నెండు గంటలైంది. ఎగ్జిబిషన్ మూసేసే టైమయింది. మేఖలకు అక్కడ్నుంచి రాబుద్ధి కాలేదు. అయినా రాక తప్పదు. ఐదువేలిచ్చి ప్రేమజంటకు ప్రాణం పోసినట్టున్న ఆర్ట్ కొనుక్కుంది. దాన్ని పేక్ చేయించి కారులో పెట్టుకుంది.

చైతన్య మేఖలను హోటల్ కి పిలిచాడు. 'కాఫీ తీసుకుందాం రండి' అంటూ.



## కామ్

"నేను క్లాసుకెళ్తే చాలు పిల్లలంతా కామ్" గొప్పగా చెప్పాడు సైన్స్ మాస్టారు.

"నేను క్లాసుకి వెళ్ళబోతుంటేనే చాలు క్లాసంతా కామ్" అన్నాడు లెక్కల మాస్టారు.

"మీ రొస్తున్నట్లు ముందే తెలుస్తుందా?" అడిగాడు సైన్స్ మాస్టారు.

"అసలు... క్లాసులో పిల్లలుంటేగా?" అన్నాడు లెక్కల మాస్టారు.

—గాదేపల్లి మల్లికార్జునుడు (మాచర్ల)

మేఖల వద్దని ఎంత వారించినా లాభం లేకపోయింది.

చైతన్యతో మేఖల హోటల్‌కి నడిచింది.

సర్వర్ వాళ్ళిద్దర్నీ చూస్తూనే 'ఏం కావాలి సార్!'' నవ్వుతూ అడిగాడు.

చైతన్య మేఖలవైపు చూశాడు.

'మీ ఇష్టం' అంది.

వాళ్లిద్దర్నీ అలాచూసి సర్వర్ ముసిముసిగా నవ్వుకున్నాడు.

'ఒక గ్లాసు బాదంపాలు తీసుకురా' చెప్పాడు.

''ఇద్దరికి... ఓ గ్లాస్ ఎలా సరిపోతుందండీ...'' అనుమానంగా అడిగాడు సర్వర్.

''నీకెందుకయ్యా... పోయి తీసుకురా!' విసుక్కున్నాడు.

సర్వర్ బాదంపాలు తీసుకొచ్చి టేబుల్ మీద వుంచి వెళ్లిపోయాడు.

''తీసుకోండి'' అంటూ మేఖల చేతికి అందించాడు గ్లాసు.

'' మరి... మీరు..'' అడిగింది.

''మీరేం... మిగల్చరా?'' ఆమె కళ్లలోకి అదోలా చూస్తూ అడిగాడు.

''అంటే?'' ఆమె కంగారుగా చూసింది.

''ఏం లేదండీ.. ఇద్దరం ఫిఫ్టీ ఫిఫ్టీ...!'' అన్నాడు తేలిగ్గా.

''అయితే మరో గ్లాసు తీసుకురమ్మని చెప్పండి'' అంది.

''మీరు తీసుకోండి... తర్వాత నేను తీసుకుంటాను. ఫర్వాలేదు. వాడ్ని పిలిచి కాళీగ్లాసు తెమ్మంటే ఏం బాగుంటుంది చెప్పండీ!'' అన్నాడు ఆమె ఎంగిలి పంచుకో వాలన్న పిచ్చి కోరికతో.

మేఖల ఓసారి అతనివైపు చూసి ఏమనుకుందో ఏమో... అందరూ తమవైపు చూడ్డం గమనించి సగం తాగేసి గ్లాస్ బల్లమీద వుంచేసింది.

చైతన్య ఆ గ్లాసును ఎంతో పదిలంగా పవిత్రంగా — అపురూపంగా అందుకుని మిగిల్చిన పాలు తాగేశాడు.

మేఖల ఆశ్చర్యంగా అతనివైపు చూసింది అతని మనసు అర్థంకాలేదు. అలా ప్రవర్తించడం ఆమెకు చికాకు అనిపించింది. అప్పటివరకు చైతన్యమీద ఉన్న గౌరవం కాస్తా గాల్లో కలిసిపోయింది. ఏదో అందామని నోరు తెరిచి ఏం అనలేక మూసేసుకుంది.

బిల్ చూసి డబ్బులు చెల్లించి బయటకు వచ్చాడు చైతన్య. అతని వెనుకే ఆమె మూగదానిలా నడిచింది.

''మేఖలా... ఏమిటి... సడన్‌గా మూగవారిలా మారిపోయారు చెప్పండీ...'' అన్నాడు.

''మీ ప్రవర్తన నాకు నచ్చలేదు'' విసురుగా అంది.

''ఏదీ బిల్లు చెల్లించడమా...'' కొంటెగా అన్నాడు.

''మీరు నామీద చొరవ తీసుకోవడం'' అంది.

''నేనెప్పుడు తీసుకున్నానండీ... మీ మీద చొరవ... మీ నుండి తీసుకున్నవి బాదంపాలేగా...'' అన్నాడు నవ్వుతూ.

''ఛ... మీతో మాటలనవసరం. ఒంటరిగా ఆడపిల్ల కనిపిస్తే చాలు వెంట

వస్తున్నారు. ఇప్పుడు తనేం చెయ్యాలి. ఎంత స్పీడుగా వెళ్లినా తను వెళ్లడానికి అరగంట పడుతుంది. తను మేకప్ చేసుకోవడానికి ఎంత లేదన్నా అరగంట పట్టేస్తుంది. అందిరకన్నా ముందు కిరణ్ ని తనే చూడాలి. .. తనే పలకరించాలి... తనే పుష్పాన్ని అందించాలి... అలా ఆలోచిస్తున్న ఆమె మనసును తట్టిలేపింది గడియారం.

గబగబా బాత్ రూంకి నడిచింది. తనకున్న డ్రస్ లన్నీ బీరువాలో నుండి మంచంమీద పడేసింది. ఏం వేసుకోవాలో తెలియని పరిస్థితి... ఏదో ఒక్కటి వేసుకోక తప్పదని తెలిసినా... ఒక్కోటి వేసుకుని చూసుకుంటోంది. తీసి పారేస్తోంది. మొత్తానికి ఓ పంజాబీ డ్రస్... ఆమె శరీరంమీద నిలబడింది. తెల్లని మల్లెరంగుతో... అందంగా... శరీరానికి అంటుకుపోయిన పంజాబీ డ్రస్ లో నుండి మేఖల యవ్వనం వయసును చాటుతోంది.

పరుగున పూలతోటలోకి వెళ్లింది. తను స్వయంగా పెంచిన చిన్నగులాబీ మొక్కకు పెద్ద గులాబీపువ్వు... మొదటిగా పూసింది. ఎంతో సున్నితంగా ఆ పువ్వును అందుకుంది. ఆ పువ్వు కిరణ్ కోసం. పువ్వులాంటి తన మనసును అతనికి అర్పించే తపనకు నిదర్శనం అది.

తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరింది.

ఆమె ఎగ్జిబిషన్ హాలుకు చేరేసరికి స్పీకర్ లో అనౌన్స్ మెంట్ వినపడుతోంది. కొద్ది నిమిషాల్లో కిరణ్ గారు వస్తున్నారు. దయచేసి అంతా సహకరించాలి ఇవే మాటలు పలుమార్లు మేఖల 'హమ్మయ్య' అనుకుంది. కిరణ్ ఇంకా రానందుకు.

కారును పార్క్ చేసి వచ్చింది.

చేతిలోవున్న గులాబీ వైపు పదేపదే చూసుకుంది. దాని రేకులు రాలకుండా ఎంతో సున్నితంగా పట్టుకుంది. ఆ పువ్వు ఎండకు వాడిపోకుండా నీడలో నిలబడింది. మొదటిగా పూసిన పువ్వు... తన కిరణ్ కి అర్పించుకోవాలి. అతను ఆ పువ్వు అందుకుంటూ చిలిపిగా తన కళ్లలోకి చూస్తూ ఓ చిరునవ్వు నవ్వి 'ఫెంటాస్టిక్' అంటూ గులాబీని ముక్కుపుటాల దగ్గరకు చేర్చి ఓసారి గాలి పీల్చి వదలాలి. అతనికి గులాబీ అందిస్తున్నప్పుడు అతని సున్నితమైన వేళ్లు తనకు తగిలితే... ఆ స్పర్శకు తను పరవశించిపోవాలి' ఇలా ఊహల్లో ఊపిరి సలపకుండా ఉక్కిరి బిక్కిరి అవుతోంది మేఖల.

వరుసగా మూడు కార్లు హాలు ముందు ఆగాయి. స్పీకర్ లో అనౌన్స్ మెంట్ వినపడుతోంది. "కిరణ్ గారు వచ్చారు. దయచేసి లోపలకు రానీయండి" అంటూ,

అయినా ఆ మాటలు ఎవరూ పట్టించుకోలేదు. అందరూ కారు దగ్గరకు పరిగెడుతున్నారు. చేతిలో దండలతో. హడావిడిగా ఆనందంగా! మేఖలకు మతిపోయింది. ఆ జనంలోంచి తను ఎలా వెళ్లాలా 'అని. అంతలో చైతన్య ఆమెవైపే వస్తూ కనిపించాడు.

మేఖల పరుగున అతన్ని చేరుకుంది. 'ఓ సాయం చెయ్యాలి. నేనే ముందుగా కిరణ్ గార్ని చూడాలి. నేనే ముందుగా ఆయన్ని సత్కరించాలి... అలా అంటూండగానే... పక్కనుంచి ఓ నలభై సంవత్సరాల ఆమె

మెడనిండా దండలతో నవ్వుతూ లోపలికి వెళుతోంది. ఆమె వెనుక అందరూ.

మేఖలకు అర్థం కాలేదు "ఆమె ఎవరు?" అడిగింది ఆశ్చర్యంగా చైతన్యను.

"ఆమె ఆర్టిస్ట్ కిరణ్... రండి... మిమ్మల్ని ముందుగా నేను తీసుకెళ్తాను..." అన్నాడు.

ఆకాశం కింద పడినట్టు సముద్రాలు ప్రవహించడం ఆగిపోయినట్టు అనిపించింది. ఆమెలో చలనం లేదు. అడుగు ముందుకు పడలేదు.

"మేఖలగారూ! రండి..." మళ్లీ అన్నాడు.

"..."

"ఏమిటి అలా అయిపోయారూ?"

"కిరణ్ అంటే... కిరణ్ అంటే ఓ ఆడదా?" ఎలాగో అంది.

"అవునండి. ఈ విషయం నాకూ ఉదయమే తెలిసింది. ఆమె భర్తకు ఇష్టంలేకే ఇన్నాళ్లూ ప్రజల్లోకి రాలేదట. ఆమె పూర్తి పేరు కిరణ్మయి. కిరణ్ పేరుతో ఆర్ట్స్ వేస్తుందట. ఓ స్త్రీమూర్తి ఇంతటి అద్భుతకళను పొందగలిగిందంటే ... నిజంగా మనమంతా గర్వించాలి" అన్నాడు.

అతని మాటలు ఆమెకు వినపడ్డంలేదు. మనసుని ఎవరో కొరడాతో కొడుతున్నట్టనిపించింది.

"మేఖలా!... ఆమెను సత్కరించండి. సాటిస్త్రీగా మీ అభినందనలు తెలపండి"

"నోనో... ఈ గులాబీని అందుకునే అర్హత ఆమెకు లేదు" అంటూ అరిచింది.

"ఎందుకని... ఇన్నాళ్లూ ఆమె కళను మీరు గౌరవించారు. ఆరాధించారు. ఇప్పుడు అర్హతల గురించి మాట్లాడుతున్నారా?"

ఆమె ఓ స్త్రీ అని తెలిసేసరికి మీ స్త్రీ హృదయం స్వార్థంతో భగ్గుమందా? మీ మనసు ఇంత కల్మషం అనుకోలేదు. కిరణ్‌గా ఆమెను ప్రేమించారు. ఆమెను సాటి స్త్రీగా ప్రేమించలేకపోతున్నారు..." ఆవేశంగా అన్నాడు.



"అవునూ.... అవునూ... అవును...! నేను ఆమెను అభిమానించలేను. ప్రేమించలేను. కిరణ్ అంటే. ఓ యవ్వన సుందరుడుగా నా మనసులో ప్రతిష్టించుకున్నాను. పూజించాను. ఆరాదించాను. ప్రేమించాను. కిరణ్ నేను పూజించే యవ్వన సుందరుడు కాదు. ఓ స్త్రీ అని తెలిసిం తర్వాత, నా మనసు స్వార్థంతోనే నిండిపోయింది. ఆమెను అభినందించలేకపోతోంది."

"మేఖలా! మిమ్మల్ని మనస్ఫూర్తిగా నేను ప్రేమించాను. మీరు నన్ను ప్రేమించలేకపోతున్నారని తెలిసికూడా నా మనసు మీ వెంటే పడేది! కానీ... ఇప్పుడు నా మనస్సు సిగ్గుపడుతోంది. ఓ స్వార్థపరురాలిని.... ప్రేమ ముసుగు కప్పుకుని కామించే కామికురాల్ని ఇన్నాళ్ళూ నా మనసు ప్రేమించినందుకు... ఆరాధించినందుకు... సిగ్గుతో చచ్చిపోతున్నాను. ఇప్పటికైనా... నా కళ్ళు తెరిపించావు. థాంక్యూ... మేఖలా... థాంక్యూ...!"

"......"


"మేఖలా....! ఓ విషయం తెలుసుకో.. .. 'ప్రేమ' కావాలనుకున్నప్పుడు సంపాదించుకో కలిగింది కాదు. 'ప్రేమ' పవిత్ర కావ్యం. ప్రేమను పొందగలగడం గొప్పవరం.

దేనికీలేని శక్తి ప్రేమకు వుంది. నీది నిజమైన ప్రేమ అయితే.... మగవాడనుకున్న కిరణ్ ఆడదని తెలిసేసరికి అభినందించలేని నీ మనస్సు ఎంత నీచాతినీచమైందో... తెలియచేయదు. నీ అందమైన రూపానికి అందమైన మనసులేదు.

నువ్వు పొందాలనుకున్న మనిషిని కామించడం మానేయ్. ప్రేమించడం నేర్చుకో, ప్రేమ ఒకే రకం కాదు. ప్రేమ ఎన్నో రకాలు. రకరకాల ప్రేమను పొంది ప్రేమ మాధుర్యంలో జీవితాన్ని ముంచుకుని జీవించు గుడ్‌బై...." అంటూ విసవిసా ముందుకు నడిచాడు.

మేఖల నిర్జీవంగా మిగిలిపోయింది.

*



డిజైన్: కె.కృష్ణకుమారి (ఖమ్మం)